క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కూడేరు: అనారోగ్యం బారినపడ్డ బ్రాహ్మణపల్లికి చెందిన పురుషోత్తంరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా విడుదలైన రూ.4లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అందజేశారు. ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు మదన్‌మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం రూరల్: ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ కార్యాలయ సిబ్బంది బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3:30 కళ్యాణదుర్గంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించే వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటారు. 4:30 గంటలకు మండల పరిధిలోని దురదగుంటలో సచివాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ నరసింహులు

ఉరవకొండ: విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలూ దరిచేరవని ఎంపీపీ వెలిగొండ నరసింహులు తెలిపారు. బుధవారం పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను ఎంపీపీతో పాటు ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మురుగు వెళ్లేందుకు సరైన మార్గం లేక దుర్గంధం, దోమల బెడదతో విద్యార్థినులు ఇబ్బంది పడుతుండటాన్ని గమనించారు. వెంటనే మండల ఇంజినీర్ మధును పిలిపించి డ్రెయినేజీ ఏర్పాటు చేసి మురుగు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులనుద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాలు, ధ్వజ స్తంభ ప్రతిష్ట


పూర్ణాహుతిలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆయతపల్లిలో ఉన్న ఆదిమల్లయ్య స్వామి ఆలయంలో బుధవారం గణపతి, పార్వతీదేవి, నందీశ్వర, సుబ్రహ్మణ్యం స్వామి, నాగదేవత, సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. మహా పూర్ణాహుతి , మంగళహారతి కార్యక్రమాలకు నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మాధవరెడ్డి, మాజీ ఎంపీపీలు నాగరాజరెడ్డి, ఆలేరు రాజగోపాల్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి , జయరామిరెడ్డి, తిప్పారెడ్డి , జనార్దన్, విగ్రహ దాతలు, విరాళ దాతలు పాల్గొన్నారు.

సంక్షేమానికి ఓటు వేయండి


ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

రాయదుర్గం రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి సూచించారు. మండలంలోని ఆర్బీవంక (బొందనకల్లు) , ఆర్బీవంక తాండ, చదం గొల్లలదొడ్డి గ్రామాల్లో ఆయన బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి మీ సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం 125 సార్లు బటన్ నొక్కి , ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా నేరుగా మీఖాతాల్లోకి నగదు జమ చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు బటన్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కి కృతజ్ఞత చాటుకోవాలని ఆయన ప్రజలను కోరారు. జెడ్పీటీసీ మల్లికార్జున, వైస్ ఎంపీపీ శాంతాబాయి, కో ఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషా, నాయకులు హరిశ్చంద్ర నాయక్, తమ్మేపల్లి నాగరాజరెడ్డి, లోక్‌నాథ్‌నాయక్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి


డి హీరేహాళ్‌లో వలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడి

రాయదుర్గం(డి హీరేహాళ్)/బొమ్మనహాళ్/కణేకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రికగా ఏర్పాటైన వలంటీర్, సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కణేకల్లు, బొమ్మనహాళ్, డి హీరేహాళ్ మండలాల్లో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల కన్వీనరు, ఎంపీడీఓ, తహసీల్దార్లు, పార్టీ ముఖ్య నాయకులతో కలసి సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర కు ఎంపికైన వలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. పూలు, శాలువాలు, మెమెంటోలు, ప్రశంశ పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో 'మెట్టు' మాట్లాడారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధులుగా ఉండే వలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. టీడీపీ హయాంలో ప్రభుత్వ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీలు, పచ్చమూకల చుట్టూ తిరగాల్సివచ్చేదన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థను సీఎం వైఎస్ జగన్ అందుబాటులోకి తీసుకురావడంతో పార్టీలకు అతీతంగా ఇంటిముంగిటకే సంక్షేమ పథకాలు చేరువయ్యాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ఆయన పుత్రుడు, దత్తపుత్రుడు, ఎల్లోమీడియా ఓర్వలేక నిత్యం బురదజల్లుతున్నాయన్నారు. 2024 లోనూ సీఎం గా వైఎస్ జగన్ రెండోసారి ప్రమాణం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందన్నారు. రాయదుర్గం లోనూ కాలవ శ్రీనివాసులు ఎన్ని ఎత్తులు వేసినా చిత్తుగా ఓడిపోతాడన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనాభాను, సర్పంచ్ లక్ష్మి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సోములాపురం సుదర్శనరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, పార్టీ అనుబంధ సంఘాలు, ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీలు, వలంటీర్లు, ఆయా శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

- బొమ్మనహాళ్‌లోని స్త్రీ శక్తి భవన్‌లో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందించాలని వలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, మండల కన్వీనర్ రామంజినేయులు, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, వెంకటాక్షిపతిరెడ్డి, సర్పంచ్‌లు పరమేశ్వర, యోగేశ్వరరెడ్డి, జయరామ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, తిప్పేస్వామి, ఆంజినేయులు, మాబుసాబ్, శీన తదితరులు పాల్గొన్నారు.

- కణేకల్లులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం సర్పంచు నిర్మల అధ్యక్షతన వలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి చేసిన మెట్టు ప్రసంగించారు. సేవే పరమాధిగా భావించి వలంటీర్లు పని చేస్తున్నారంటూ ప్రశంసించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి , ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గూడెన్న, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ పెద్దదేవర మాబుపీరా, ఎంపీటీసీ వన్నురుషా, మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.


బొమ్మనహాళ్‌లో వలంటీర్లను సన్మానిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి


కణేకల్లులో సేవారత్న అవార్డు గ్రహీతలతో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

నేడు వలంటీర్లకు వందనం

రాయదుర్గంటౌన్/గుమ్మఘట్ట:రాయదుర్గం పట్టణంలోని 2, 7వ సచివాలయం(పాత మీసేవా కేంద్రం)లో గురువారం మధ్యాహ్నం 1 గంటకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ షేక్ మాలిక్ బుధవారం తెలిపారు. అలాగే గుమ్మఘట్ట మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గౌరిదేవి బుధవారం తెలిపారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరవుతారన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీ విభాగం నాయకులు

వజ్రకరూరు: సంక్షేమ పాలన కోసం మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పార్టీ మైనార్టీ విభాగం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం వజ్రక రూరు మండల కేంద్రంలో మైనార్టీ విభాగం నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు పామిడి జాకీర్, కవ్రతాల్ల బషీర్, పామిడి సలీమ్, హొన్నూరుసాబ్, ఉస్మాన్, మీరంబాషా, ఆసీఫ్, హోతురుబాషా, యూసుఫ్, యూనిస్, అయ్యర్ దాదు, జీఎంఎస్ షాకీర్, జెండా జిలాన్, పామిడి నూర్, బేలగల్ షమ్ము, తన్వీర్, శిలార్ షర్మాస్, ఏజియాజ్, బేల్దార్ షర్మాస్, పట్టా ఖాజాపీరా, సికిందర్, వజ్రకరూరు జాఫర్, షర్మాస్, మహబూబ్‌బాషా, దాదా, ఇస్మాయిల్, ఫారూఖ్, ఇలియాజ్, అబ్దుల్‌రెహమాన్ పాల్గొన్నారు.

గిరిజనుల ప్రచారం

కూడేరు: వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పార్టీ అనుబంధ గిరిజన విభాగం నేతలు బుధవారం ఉదిరిపికొండ తండాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా కల్గిన లబ్ధిని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నేతలు ఛత్రేనాయక్, హనుమంతనాయక్, సుంకే నాయక్, ప్రసాద్‌నాయక్, నాగరాజునాయక్, చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం సాకారం


కూడేరు: కమ్మూరులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి


వలంటీర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కూడేరు: మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సాకారమవుతోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. కూడేరు మండలం కమ్మూరులో రూ.45 లక్షలతో నిర్మించిన సచివాలయ, రూ.25 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.22 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాలను మాజీ ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో సీఎం జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో రైతులకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు పంటల సాగులో సలహాలు, సూచనలు అందుతున్నాయన్నారు. హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రంగారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, అగ్రి అడ్వైజరీ మండల కమిటీ చైర్‌పర్సన్ నిర్మలమ్మ, ఎంపీడీఓ ఎంకే బాషా, ఏఓ విజయకుమార్, డాక్టర్ సౌమ్యరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంగప్ప, వైఎస్సార్ సీపీ నేతలు వన్నూరప్ప, నారాయణస్వామి, రామసుబ్బారెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంహెల్‌హెచ్‌పీ జయ, సచివాలయ, ఆర్బీకే, హెల్త్ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం

కూడేరు: సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లు అందించిన సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కూడేరు మండలం కమ్మూరులో వలంటీర్లకు అభినందన సభ నిర్వహించారు. అవార్డులకు ఎంపికైన వలంటీర్లు కుర్షిదాభాను(కూడేరు), సరోజ (తిమ్మాపురం), అమరనాథ్ (కొర్రకోడు), శ్రీకాంత్(గొటుకూరు), శివరుద్ర (చోళసముద్రం)తో పాటు మండలంలోని 11 సచివాలయాల పరిధిలో ఉన్న వలంటీర్లందరికీ ముఖ్య అతిథి విశ్వేశ్వరరెడ్డి ప్రశంసాపత్రాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్లు వారధిగా ఉంటూ ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రంగారెడ్డి, రామాంజనేయములు, సువర్ణమ్మ, చంద్రశేఖర్, ఓబులేసు, హనుమంతరెడ్డి, ఓబుళమ్మ, ఎంపీటీసీ సభ్యులు రమేష్, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, ఎంపీడీఓ ఎంకే బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ సంగప్ప, ఎస్టీ సెల్ మండల కన్వీనర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

బెళుగుప్ప: రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం సవీర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విరుపాపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉపేంద్రను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విశ్వ వెంట పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, నాయకులు రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కుట్రలను ప్రజలు నమ్మరు

కూడేరు: టీడీపీ–జనసేన కూటమి ఎన్నికల్లో విజయం సాధిస్తుందని సర్వేల పేరుతో మైండ్ గేమ్ ఆడుతున్నారని, టీడీపీ కుట్రలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం కమ్మూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. టీడీపీ గెలుస్తుందని సర్వేలు చెబుతుంటే పొత్తుల కోసం చంద్రబాబు ఎందుకు పాకులాడుతున్నారని విమర్శించారు. ప్రధాన సర్వే సంస్థలన్నీ వైఎస్సార్‌సీపీనే మళ్లీ విజయం సాధిస్తుందని చెబుతున్నా.. టీడీపీ నేతలు ప్రజల ఆలోచనలను మళ్లించడానికి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రంగారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నేతలు, అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

'తెలుగు తమ్ముళ్ల' అత్యుత్సాహం


ట్రాఫిక్ జామ్ కావటంతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని టీడీపీ కార్యాలయం సమీపంలో తెలుగు తమ్ముళ్ల అత్యుత్సాహంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి, మారుతి చౌదరి టీడీపీ కార్యకర్తలు, నాయకులు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అయితే మీడియా సమావేశానికి వచ్చిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు రోడ్డుకు ఇరువైపులా ఇష్టం వచ్చినట్లు వాహనాలను పార్కింగ్ చేశారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి వెళ్లే ప్రధాన రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి. సుమారుగా గంటకు పైగా వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు, మహిళలు అవస్థలు పడ్డారు. రోడ్డు పక్కన షాప్ నిర్వాహకులు వాహనాలు తీయాలని టీడీపీ నాయకులను కోరినా ఫలితం లేకుండా పోయింది. కోపంతో ఊగిపోయిన టీడీపీ నాయకులు షాప్ నిర్వాహకులను అసభ్య పదజాలంతో దూషించారు.

పాఠశాలలో తాగునీటిపై టీడీపీ విష ప్రచారం


గుమ్మఘట్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలో కొళాయిలో వస్తున్న తాగునీటిని చూపుతున్న ఎంఈఓ రామచంద్ర

గుమ్మఘట్ట: మండలకేంద్రంలోని జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటిపై టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో బుధవారం విష ప్రచారం చేశారు. వివరాలు.. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన తరువాత ముగ్గురు విద్యార్థులు ప్లేట్లను తొట్టిలో కడుగుకుంటున్నారు. అక్కడికి చేరుకున్న టీడీపీ నాయకులు 'ఏరా తాగడానికి నీరు రావడంలేదా ? ఇదే నీటితో ప్లేట్లను కడుగుతారా' అని అడిగి దానిని సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ పోస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని కాంట్రాక్టర్ ఆర్టీ కాంతారెడ్డిని ఆదేశించారు. కాంట్రాక్టర్ అక్కడ పరిశీలించగా తాగునీరు సక్రమంగా వస్తున్నాయని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకుని వెనుదిరిగారు. అనంతరం ఎంఈఓ–2 రామచంద్ర, హెచ్‌ఎంతో మెట్టు ఫోన్‌లో ఆరా తీశారు. తాగునీటికి ఏలాంటి ఇబ్బందులు లేదు. కొళాయిలో నీరు సక్రమంగా వస్తున్నాయని వివరించారు. ప్రభుత్వంపై బురద చల్లేందుకు టీడీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని మెట్టు మండిపడ్డారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తు విద్యారంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తే టీడీపీ నాయకులు ఓర్వలేక విషప్రచారం చేన్నారని విమర్శించారు.

ఉచితంగా ఫిజియోథెరపీ

కూడేరు: భవిత కేంద్రాల్లో ఉచితంగా అందించే ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరపిస్టు ఎర్రిస్వామి సూచించారు. బుధవారం కూడేరు హైస్కూల్ ఆవరణలోని భవిత కేంద్రంలో దివ్యాంగ, పక్షవాత చిన్నారులకు ఆయన ఫిజియోథెరపీ చేశారు. 18 ఏళ్లలోపు వారికి ఇక్కడ ఉచితంగా సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఐఈఆర్టీలు మస్తానయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ చిట్టిబాబు

రాయదుర్గం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలన్నీ సహరించాలని తహసీల్దార్ చిట్టిబాబు సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్‌తో కలసి అన్నీ రాజకీయపార్టీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు దొర్లిఉంటే ఆర్‌ఓ దృష్టికి తీసుకువస్తే సరిచేస్తామన్నారు. ఫారం–6 క్లెయింల స్వీకరణ కొనసాగుతుందని, 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత ప్రజాప్రతినిధులు కూడా తీసుకోవాలన్నారు. ఫారం–6, ఫారం–7, ఫారం–8 క్లెయింలన్నీ పారదర్శకంగా తనిఖీలు చేపట్టాకే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎక్కడైనా తప్పులు దొర్లితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివా, మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, కౌన్సిలర్ పొరాళ్ల గోవిందరాజులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవాలు


ఆంజనేయ స్వామి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు


పాండురంగస్వామి రథోత్సవ దృశ్యం

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గ్రామంలో బుధవారం సాయంత్రం ఆంజనేయస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆంజనేయ స్వామి నామస్మరణతో రథాన్ని లాగారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు.

కణేకల్లు: మండలంలోని గెనిగెర గ్రామంలో బుధవారం పాండురంగస్వామి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి కుటుంబసభ్యులతో వచ్చి రథానికి గజమాల వేశారు. రథోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ రవీంద్రరెడ్డి, సీతారామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అంబాపురం భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పర్వతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'ఆరోగ్య సురక్ష'

రాయదుర్గంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలు పేదలకు వరమని మున్సిపల్ కమిషనర్ షేక్ మాలిక్ అన్నారు. బుధవారం పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలోని 20, 21 వార్డు ప్రజలకు బీటీపీ లేఅవుట్‌లోని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో దాదాపు 502 మందికి వివిధ రకాల చికిత్సలు అందజేసినట్లు కమిషనర్ తెలిపారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం రూరల్: కర్ణాటక నుంచి అక్రమంగా ద్విచక్రవాహనంలో తెస్తున్న 4 బాక్సుల (768 టెట్రా పాకెట్లు) మద్యం బుధవారం పట్టుకున్నట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. పట్టణానికి చెందిన అవుకు రాజు, తిప్పేస్వామి అరెస్టు చేశామన్నారు. మద్యంతోపాటు ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.

'పేదలందరికీ ఇళ్లు'పై సమీక్ష

బెళుగుప్ప: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ సుబ్బరాజు అధ్యక్షతన 'నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు' పథకంపై సమీక్ష నిర్వహించారు. ఏపీఓ భాగ్యలక్ష్మి, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ సూచించారు.

సజావుగా సమాజిక తనిఖీ

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సామాజిక ప్రజావేదిక సజావుగా సాగింది. డివిజన్ పరిధిలోని బోరంపల్లి, గ్రామదట్ల, టివిరాపురం, డి.కొండాపురం గ్రామాల్లో ఏప్రిల్ 1, 2022 నుంచి డిసెంబర్ 31, 2023 వరకూ వాటర్‌షెడ్ పథకం కింద సుమారు 1,312 పనులకు రూ,4,34,066,99 నగదు ఖర్చు చేశారు. పనులకు ఖర్చు చేసిన నగదు, క్షేత్రస్థాయిలో పనుల తదితర వాటిపై చర్చించారు. డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, ఏపీడీ కృష్ణచైతన్య, ఉపాధిహామీ ఏపీడీ రమేష్, ఎస్‌ఆర్‌పీ, డీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం

రాయదుర్గం రూరల్: మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ రఘురామమూర్తి ఆధ్వర్యంలో తెలుగు అధ్యాపకులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన దేవమ్మదేవి జాతర

బొమ్మనహాళ్: మండలంలోని కొలనగానసహళ్లిలో దేవమ్మ దేవి ఊరు దేవర జాతర బుధవారం ముగిసింది. వేకువజామున కుంబాల మహోత్సవం నిర్వహించారు. ఎస్‌ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

స్వేచ్ఛగా పరీక్షలు రాయాలి

వజ్రకరూరు: పదో తరగతి విద్యార్థులు భయం వీడి ధైర్యంగా పరీక్షలు రాయలని సర్పంచ్ మోనాలిసా సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక బీసీ బాలుర వసతిగృహాన్ని ఆమె సందర్శించారు. వార్డెన్ శ్రీనివాసులుతో సమావేశమై పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఏ విధంగా సన్నద్ధం చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి నల్లబోతుల రాజు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

వజ్రకరూరు: ఎన్నికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి సూచించారు. బుధవారం ఆయన వజ్రకరూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.